స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిపైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్‌టీపీసీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

కూడు, గూడు, గుడ్డ కల్పించడంలో

ప్రభుత్వాలు విఫలం

ఎదులాపురం, నవంబర్ 26 : భారత రాజ్యాంగం ఆమోదించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ ఇప్పటికీ ఆదివాసులకు కూడు, గూడు, గుడ్డ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేశ్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా మావల మండలంలోని కొమురం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెట్టి మనోజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గొడం రేణుక, ఆదివాసీ మహిళా సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షురాలు సోయం లలిత, రైతు సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఆత్రం భుజంగరావ్, రైతు సంఘం డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు మెస్రం తులసీరామ్, మావల మండలాధ్యక్షుడు వెడ్మా ముకుంద రావ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ విధానాలపై పోరాడుతాం

నిర్మల్ అర్బన్, నవంబర్ 26 : నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నందిరామయ్య అన్నారు. కిషాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని నినదించారు. కార్యక్రమంలో నూతన్ కుమార్, రాజు, ఎస్ ఎన్ రెడ్డి, రాజన్న, హరిత, రాం లక్ష్మణ్, బక్కన్న ఉన్నారు.

కిసాన్ చౌక్‌లో నిరసన

ఎదులాపురం, నవంబర్ 26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పాలన సాగిస్తున్నదని ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జిల్లా కార్యదర్శి చిలుక దేవిదాస్ అన్నారు. కేంద్రం తీరు వ్యతిరేకంగా దేశ వ్యాప్త నిరసనల్లో భాగంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కిసాన్ చౌక్‌లో ఆందోళన నిర్వహించారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా కార్మిక, రైతు, ప్రజ సంఘాలు ముందుకు వచ్చి పోరాడాలని చిలుక దేవిదాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవేందర్, రాజు, సంగెపు బొర్రన్న, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

33కేవీ స్తంభాలు పడి.. గ్రామాలు అంధకారం

తాంసి(భీంపూర్), నవంబర్ 26 : భీంపూర్ మండలంలోని అర్లి(టీ) సబ్ స్టేషన్‌కు వెళ్లే 33కేవీ లైన్ విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి విరిగి పడ్డాయి. దీంతో ధనోర, వడూర్, అర్లి, అంతర్గాం, గోముత్రి, కరంజి, గుబ్డి సహా పలు గ్రామాలు మంగళవారం అంధకారంలో ఉన్నాయి. విద్యుత్ అధికారులు, సిబ్బంది కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారు.

వడూర్ శివారులో పడిన స్తంభాలు

నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయం

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

శాంతాపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గుడిహత్నూర్, నవంబర్ 26: బోథ్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్ గ్రామానికి 12లక్షలతో మంజూరయిన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంగళవారం ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,అంగన్‌వాడీ పిల్లలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రతి పల్లెలో కనీస సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి తిరుమల్‌గౌడ్,ఎంఈవో ఆర్ ఉదయ్‌రావ్,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంతోష్ కుమార్,ఎంపీడీఓ అబ్దుల్,ఐసీడీఎస్ సీడీపీవో వనజ, సూపర్‌వైజర్ జయశ్రీ, హై.బీఆర్ఎస్ నాయకులు సర్పే సోంబాయి, జంగు, తగరే ప్రకాష్,తెలంగె మాధవ్ రాందాస్,భీంరావ్,ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బోథ్, నవంబర్ 26 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని పిప్పల్‌దరి లో పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కౌశ(బీ)లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, సదానందం, వీడీసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ స్వామి, వెంకట రమణగౌడ్, రాంరెడ్డి, అల్లకొండ ప్రశాంత్, నరేందర్, సాగర్ రెడ్డి, చిన్న రెడ్డి పాల్గొన్నారు.

ఇచ్చోడ, నవంబర్ 26 : మండలంలోని నర్సాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నూతన పంచాయతీ భవనానికి, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనానికి నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు. పంచాయతీకి ఏఈఈ రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృషారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, నవంబర్ 26 : వర్తమున్నూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులైన రూ.12లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం, రూ.3లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మోహీహాన్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం,నాయకులు చిల్కూరి భూమయ్య, కుర్మె లక్ష్మణ్, డుబ్బుల చంద్రశేఖర్, చైతన్య, తరుణ్, జనార్దన్, విద్యాసాగర్, తదితరులున్నారు.

తలమడుగు, నవంబర్ 26 : మండలంలోని భరంపూర్ గ్రామంలో నూతనంగా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్మికులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, వారి సేవలను అభినందించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, కేదారేశ్వర్ రెడ్డి, అభిరామిరెడ్డి, సునీత రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రత్నమాల, తిరుమల గౌడ్, సురేందర్, గజానంద్, రవికాంత్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కుంటాలలోని సృజన విద్యానిలయంలో అంబేద్కర్‌కు నివాళులు

నిర్మల్ అర్బన్ : ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ, పోలీసులు

న్యూస్ నెట్‌వర్క్ : భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణల్లో, పాఠశాలల్లో, బాసర ఆర్జీయూకేటీలో, ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంగణంలో, నేతకాని సంఘం ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలోకి జిల్లా పోలీసు కార్యాలయంలో, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలల్లో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు పాల్గొని భారత రాజ్యాంగంతోపాటు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలో న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోథ్‌లో ఉపాధి హామీ, పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఇంద్రవెల్లిలో భీం ఆర్మీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి చాంబర్‌లో వేడుకలను నిర్వహించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో డీఎస్సీడీవో భగత్ సునీత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ , కళాశాలల ప్రిన్సిపాళ్లు, నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల , అడిషనల్ ఎస్పీ సూర్య నారాయణ, ఐటీడీఏ ఏపీవో జనరల్ వసంత్‌రావు ఏపీవో పీవీటీజీ మెప్రం మనోహర్, ఈవో సంజీవరావ్‌తోపాటు పూజ్యభంతేజీలు బౌద్ధ భిక్షువులు జీవక్, ప్రజ్ఞశీల్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులు, భారతీయ బౌద్ధ మహాసభ కమిటీ సభ్యులు, ఉట్నూర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి, ఇంద్ర వెల్లి మండల విద్యాధికారి రాథోడ్ మానుకుమార్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్, కార్యదర్శులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కేడెట్లు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ముల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిల్‌ముఖీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
PRASADS ప్రసాద్ - ఎఫ్‌డీఎల్‌ఎక్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR సంపత్‌లేమాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR ప్రసన్న ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
Cinepolis శుభ ఎ/సి - శాలిబండ 4.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
INOX ఎం.ఐ.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX పత్తన్‌నెక్సెస్ మాల్ - కూకట్‌పల్లి 1.00,7.15
మహేశ్వరి - మీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
లక్ష్మీకళ పిసిఫ్లెక్స్ - మూసాపేట్ 11.15,6.30PM
అశోక - వైజాక్షన్ 9.50,1.15,7.30,10.55
AMB ఎఎంబి సినిమాస్ ఎ/సి - మోలాలి 10.00,1.10,4.30,7.45,9.45,11.00
MOVIETIME షాలిమ్ - అమీర్‌పేట్ 1.15,10.15PM
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 4.30PM
MOVIETIME షాలిమ్ - గచ్చిబౌలి 10.45,7.15 PM
ASIAN ఎంకెఫ్ - కెఫ్రీ 10.25,1.30,4.40,7.45,10.30
ASIAN పీవీఆర్ పేర్ల్ - ఉప్పల్ 10.30,1.40,4.30,7.40,10.50
ASIAN ఎం.కె.ఆర్ - నారపల్లి 10.20,1.30,4.35,7.40,10.35
GPC జీపీఆర్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20PM
ASIAN రాధిక - కాప్రా 1.35,4.40,7.45,11.00
పీవీఆర్‌నెక్స్ - కొత్తపేట 10.20,1.20,4.35,7.40,10.45
మురళీ సినిమాస్-చిలుకలూరిపేట 4.10,10.50 PM
మురళీ సినిమాస్ - వనస్థలిపురం 1.20,7.30,10.50PM
మురళీ సినిమాస్ - చందానగర్ 4.10,7.30PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 4.50,10.50
లక్ష్మినరసింహ - మియాపూర్ 1.00,4.40,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.40,4.40PM
వివోళి - సికింద్రాబాద్ 10.20,4.20PM
ఐమాక్స్ - వరంగల్ 10.30,1.30,4.30,7.30,10.30
జెమిని ఎ/సి - వరంగల్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని | లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
తిరుమల ఎ/సి - ఖమ్మం | వెంకటేశ్వర - దేవరకొండ | శ్రీనివాస ఎ/సి - వనపర్తి
ఏషియన్ ప్లాటైడ్ - కరీంనగర్ | పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి | వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
స్పర్శ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
పెన్వేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11